క్లుప్తంగా

రైతు సమస్యలు పట్టవా?



రైతులతో మాట్లాడుతున్న తలారి రంగయ్య

కుందుర్పి: ఏడాది పాలనాకాలంలో కూటమి సర్కా రు రైతాంగాన్ని పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య విమర్శించా రు. మంగళవారం మండలంలోని ఎర్రగుంటలో ఈనెల 6న రైతు సమస్యలపై కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాకు పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరామర్శ

కుందుర్పి: ఎర్రగుంటకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త హనుమంతరాయుడు కేన్సర్‌తో బాధపడుతున్నాడు. పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య మంగళవారం ఎర్రగుంటకు వెళ్లి హనుమంతరాయుడిని పరామర్శించారు. సర్పంచ్ వన్నూర్‌రెడ్డి, శెట్టూరు మండల కన్వీనర్ హనుమంతరాయుడు, గోళ్లసూరి, భీమప్ప, కన్వీనర్ రాయుడు, ఎర్రంపల్లి క్రిష్టమూర్తి, చంద్రశేఖర్‌రెడ్డి, బేరీల రాజు, ఎర్రగుంట రామ చంద్ర , జంబుగుంపల తిప్పేస్వామి పాల్గొన్నారు.

స్పందించిన వైద్య సిబ్బంది

ఉరవకొండ: ఈనెల 2న 'సాక్షి'లో ప్రచురితమైన ఫీవర్ వైరల్ కథనానికి స్పందన వచ్చింది. మంగళవారం డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి స్పందించారు. ఉరవకొండ ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేశారు. మూలగిరిపల్లిలో ప్రత్యేక వైద్య బృందం పర్యటించింది. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని, మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి సీజనల్ వ్యాధుల బారిన పడిన వారిని గుర్తించి, వారిని ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

వజ్రకరూరు: ప్రజలకు వైద్యసేవలు సంపూర్ణంగా అందించాలని డీఎంహెచ్‌ఓ భ్రమరాంబదేవి సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాస్పత్రిని డీఎంహెచ్‌ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆశాడే సమీక్షలో డీఎంహెచ్‌ఓ మాట్లాడారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా మాస్ మీడియా అధికారి త్యాగరాజు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి గంగాధర్, వైద్యాధికారులు సర్దార్ వలి, తేజస్వి, సీహెచ్‌ఓ లక్ష్మీదేవి, ఎంపీహెచ్‌ఈఓ గురుప్రసాద్, సూపర్‌వైజర్‌లు నాగశంకర్, సుశీలమ్మ, ఫార్మాసిస్టు రామచంద్ర, హెల్త్‌అసిస్టెంట్‌లు, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెత్త దిబ్బలు తొలగించండి

ఉరవకొండ: స్థానిక బళ్లారి బైపాస్ వద్ద మదర్సా, పాఠశాలల వద్ద మినీ డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు పంచాయతీ సిబ్బందికి మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జీఎంఎస్ మీరంబాషా, శర్మాస్, వన్నూర్‌సాబ్, ఆసీఫ్, మైనుద్దీన్, బెలగల్ షమ్ము, బాషా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

వజ్రకరూరు: స్థానిక మోడల్‌స్కూల్‌లో 8,9,10 తరగతుల విద్యార్థులకు శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో కర్తవ్యమే - దైవం అనే అంశంపై మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నరసింహారెడ్డి, సర్పంచు మోనాలిసా, పాఠశాల కమిటీ చైర్మన్ హిదాయ్‌తుల్లా, ప్రిన్సిపాల్ గంగాధర్, వార్డు సభ్యుడు అచ్చనాల మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ జాతర



గౌరసంద్రం అమ్మవారి ప్రతిమను ఊరేగిస్తున్న దృశ్యం

బెళుగుప్ప: బెళుగుప్ప తండాలో మారెమ్మ జాతర మంగళవారం నిర్వహించారు. కర్ణాటకలోని గౌరసంద్రం మారెమ్మ ఆలయంలో ఏటా జరిగే జాతరను పురస్కరించుకొని మారెమ్మ పండుగ నిర్వహిస్తారు. అర్చకుడు చంద్రానాయక్‌కు అమ్మవారి పూనకంతో గ్రామోత్సవం నిర్వహించా రు. అమ్మవారి కట్ట వద్ద ముళ్ల పొదలపైన ఆశీనులు కావడంతో పాటు శయనించి ప్రత్యేకతను చాటారు.

కుందుర్పి: మండలంలోని మలయనూరు, నిజవళ్లి, బసాపురం పంచాయతీల్లోని 8 గ్రామాల్లో మంగళవారం మారెమ్మ జాతర నిర్వహించారు. ఉదయం అమ్మవారికి కుంకుమార్చన, మధ్యాహ్నం మహిళలు బోనాలతో వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ శాంతి నిర్వహించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

ఉరవకొండ రూరల్: నెరిమెట్ల గ్రామానికి చెందిన ఫైర్ స్టేషన్ కానిస్టేబుల్ లోకేష్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి నెరిమెట్ల గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ నాయకులు వీరన్న, ములగిరిపల్లి ఓబన్న, రాయంపల్లి ఎర్రిస్వామి రెడ్డి, ఆమిద్యాల రాజేష్, నెరిమెట్ల, చాబాల సర్పంచులు యోగేందర్ రెడ్డి, మల్లెల జగదీష్ పాల్గొన్నారు.



రాయదుర్గం: మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి



కుందుర్పి మండలం ఎర్రగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ శ్రేణులు



ఉరవకొండలో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ



కణేకల్లులో మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్ పాలన దేశానికే ఆదర్శం



ఉరవకొండలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

పేదల గుండెల్లో చెరగని ముద్ర

రాయదుర్గం: నమస్తే అన్నా .. నమస్తే అక్కా.. నమస్తే చెల్లెమ్మా.. అంటూ ఆప్యాయంగా పలకరించే పేదల పెన్నిధి, రైతు బాంధవుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బళ్లారి రోడ్డులోని శాంతినగర్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. స్థానిక రోడ్లు, భవనాలశాఖ అతిథి గృహం పక్కనున్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. రాయదుర్గంలోని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, పార్టీ సీనియర్ నాయకులు గౌని ఉపేంద్రారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి తన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పొరాళ్ల శివా, పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజినేయులు, పట్టణ మహిళాధ్యక్షురాలు శారద, వైఎస్ ఎంపీపీ అరుణ్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, దిలవర్‌బాషా, కౌన్సిలర్లు గౌని లావన్య, పొరాళ్ల గోవిందరాజులు, ఫక్రుద్దీన్, ఐనాపునం మంజునాథ, శివపుత్ర, చన్నవీర, మైనార్టీ జిల్లా కార్యదర్శి బషీర్, వార్డు ఇన్‌చార్జులు గౌని శ్రీరామిరెడ్డి, నిజామ్, దివాకర్, కొలిమి ఆనంద్, యూత్ అధ్యక్షుడు అరవింద్ పాల్గొన్నారు. **డి హీరేహాళ్** : మరణంలేని మహానేత వైఎస్సార్ అని డి హీరేహాళ్ కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి బోజరాజ్‌నాయక్, సర్పంచ్ సుదర్శనరెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా , బీసీసెల్ కార్యదర్శి తొండె వెంకటేశులు, నాగలాపురం అంజిరెడ్డి అన్నా రు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మి, నాయకులు సందీప్ పాటిల్, ఎస్టీసెల్ కార్యదర్శి శివానాయక్, సింగాడి జగదీష్, సింగాడి మంజునాథ పాల్గొన్నారు. 74 ఉడేగోళం వద్ద మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్, ఎంపీపీ భర్త శివారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ఉరవకొండ: దివంగత సీఎం వైఎస్సార్ పాలన దేశానికే ఆదర్శమని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చాలా రాష్ట్రాల్లో అమలయ్యాయని మాజీ ఎమ్మెల్యే, పార్టీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండ క్లాక్‌టవర్ వద్ద ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు నరసింహులు, ఈడిగ ప్రసాద్, మేజర్ పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు ఏసీ ఎర్రిస్వామి, తిప్పయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు, జిల్లా నాయకులు లత్తవరం గోవిందు, మూలగిరిపల్లి ఓబన్న, పార్టీ రూరల్ సమన్వయకర్త ఎర్రిస్వామిరెడ్డి, మండల నాయకులు పచ్చిరవి, చిదంబరి, కమ్మటి రామాంజి, సోమశేఖర్, నిమ్మల వెంకటరమణ, బాలాజీ, కోలేగుండ్ల శేఖర్, రాకెట్ల నాగరాజు, డిష్ సురేష్, ఈశ్వర్, సిద్దార్థ్, ఓబన్న, ఆమిద్యాల రాజశేఖర్, అంగదాల ఆంజి, సుద్దాల వెంకటేష్, కురుబ ప్రకాష్, బళ్లారి ఆసీఫ్, నాగన్న, వీరాంజి, వెలిగొండ శివ, వడ్డే ఆంజనేయులు, వేమన్న, మైనార్టీ నాయకులు జిలాన్, వన్నూర్‌సాబ్, శర్మాస్, బెలగల్ షమ్ము, జీఎంఎస్ మీరంబాషా, మైనుద్దీన్, జీకే తన్వీర్, బాషా, ఇర్ఫాన్, చిన్నభీమా, కణేకల్లు రఫీ, సతీష్, గంగాధర్, కరూర్ వెంకటేష్, సాకే పురుషోత్తం, పెద్దముష్టూరు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: బెళుగుప్ప తండా, నక్కలపల్లి, రామసాగరం గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాటిల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, సీని యర్ నాయకులు సీ.గోవిందరెడ్డి, రామసాగరం గోవిందరెడ్డి, కేశవరెడ్డి, పాతన్న, పూల ప్రసాద్, పాల తిప్పేస్వామి, వెంకటేశులు, నరిగన్న, పార్టీ ఎస్సీసెల్ నాయకులు తిప్పేస్వామి, ఎర్రిస్వామి, ఎస్టీసెల్ మండల కన్వీనర్ శ్రీనానాయక్, గోవిందునాయక్, ఉప్పర శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: ఆమిద్యాల, రాకెట్ల, చిన్నముష్టూరు లో మంగళవారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. నరేష్, వీరేష్, సర్పంచ్ శ్రీరాము లు, ఎంపీటీసీ ఓబయ్య, మల్లప్ప, రాకెట్ల అశోక్, డి.నా గరాజు, శ్రీనివాసులు, సురేష్, రాజు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండల కేంద్రంలోని నిర్వహించిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, హవళిగి భరత్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగేంద్ర, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సుంకన్న, భీమావు మస్తాన్, గిరిబాబు, జనార్దన్‌రెడ్డి, డిష్ వెంకటేష్, ఉమాశంకర, లతీఫ్, జగదీష్, రఘు, గోపాల్, శ్రీరాములు, లాయర్ శ్రీనివాసులు, మల్లాపురం రామాంజనేయులు, శేఖర్, ఓబులేసు, మడకశిర, ఉలిగన్న, లాలప్ప, మహేష్, ఆంజనేయులు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: పేదల హృదయాల్లో చిరస్మరనీయుడు వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు డిష్ సురేష్ తెలిపారు. మంగళవారం మండలకేంద్రంలో వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచులు మోనాలిసా, మల్లెల జగదీష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందునాయక్, ఉపాధ్యక్షుడు ఉస్మాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, పార్టీ జిల్లా నాయకుడు రాకెట్ల బాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు ప్యాపిలి కిష్టప్ప, నాయకులు వీర భద్రగౌడ్, రఘుపతి, అచ్చనాల మధు, హోతూరు సుభాష్, రామకృష్ణ, ప్యాపిలి భీమా, సునిల్, కిష్ట న్న, రమేష్, పూజారి సురేష్, నాగేంద్ర, రామ్లనాయక్, సుంక్యానాయక్, సోమ్లనాయక్, కమలపాడు చంద్ర, వంశీ, సామాజిక కార్యకర్త బెంజ్‌మెన్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్లలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ రామచంద్ర, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నంచర్ల లాలెప్ప, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, యువనేత భీమిరెడ్డి అభిమాన సంఘం నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, నాయకులు రాజశేఖర్‌యాదవ్, సురేష్, మునీంద్ర, దేవేంద్ర, రాము, రాజు, లోక నాథ్, ఓబుళేసు, కేశవ పాల్గొన్నారు.

= వజ్రకరూరులోని బస్టాండ్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీవై.శివరామిరెడ్డి,యువనేత వై.భీమిరెడ్డి అభిమానులు, ప్రజాప్రతినిధులు తదితరులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో గంజికుంట సర్పంచు జయేంద్రరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివలింగ, కోళ్ల ఏసన్న, బెస్తరామాంజనేయులు, తట్రకల్లు ప్రసాద్, రాకెట్లశ్రీరాములు, నరసింహులు, తిమ్మరాజు, ఓబుళేసు, తట్రకల్లు సునిల్, చంద్రా తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సర్దార్ వలి, పార్టీ నేతలు రామదుర్గం కిష్టప్ప, కేశన్న, రామచంద్ర, సిద్దారెడ్డి, ధనుంజయ్య, సుబ్బయ్య, శ్రీనివాసులు, శంకర్ నాయక్, చంద్రశేఖర్, అక్కులప్ప, నాగరాజు, సంగప్ప, హరినాథ్ రెడ్డి, చితంబరం, రాచన్న గౌడ్, గురునాథ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, ఓబుళపతి, పెద్దన్న, నాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గంలోని అనంతపురం రోడ్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మహిళా నాయకురాలు చందన శివాజి, మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, జిల్లా కోఆర్డినేటర్ ఎర్రంపల్లి కృష్ణమూర్తి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి నరేంద్రరెడ్డి, ఎంపీపీ మారుతమ్మ, కన్వీనర్లు సుధీర్, గోళ్ల సూరి, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, సర్పంచ్ హనుమంతప్ప, సర్పంచ్ భర్త బాబు, మండల జేసీఎస్ కన్వీనర్ అంజి, మండల ఉపాధ్యక్షుడు మల్లాపురం మల్లి, మండల మాజీ కన్వీనర్ సీనియర్ నేత తిరుమల వెంకటేశులు, మున్సిపల్ కోఆప్షన్ ఆఫ్జల్, దొడగట్ట మురళి, నాయకులు పాతలింగ, బోరంపల్లి రామిరెడ్డి, బిక్కిహరి, హరి, పాండు, దేవా, చరణ్, ఆనంద్, మల్లి, బాబు, కృష్ణరెడ్డి, రాజు, కిరీటి, తిమ్మారెడ్డి, జాని పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నివాళులర్పించారు. కంబదూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద డ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ భీమేష్, పార్టీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు, పట్టణ కన్వీనర్ వెంకటప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మరాయుడు, డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మయ్యలు మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నీలిశంకరప్ప, కిరణ్, దాదు, తిమ్మప్ప, రఫి, ఫయాజ్, అమర్, మీసేవ కుమార్, మల్లూరి వెంకటేశులు, మల్లేష్ , ఈడిగ పవన్, కావేటి నాగార్జున, మల్లికార్జున, రామ స్వామి, రాజు, హనుంతరాయుడు, శ్రీనివాసు లు, హరి, ఫయాజ్, మారుతి, ఓబుళపతి, ఖాజా, ర వి, లోకేష్, కొమ్ము హనుమంతరాయుడు పా ల్గొ న్నారు.

= నూతిమడుగులో నాయకులు రామ్మోహన్, రాము, తిమ్మరాయుడు, వెల్డింగ్ బొమ్మన్న, మూర్తి, ఆనంద్ చౌదరి, తిమ్మాపురంలో సర్పంచు సంధ్య హరినాథ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. బోరంపల్లిలో కార్యక్రమం నిర్వహించారు.

శెట్టూరు: మండల కేంద్రంలో ఎంపీపీ సోమనాథరెడ్డి, కన్వీనర్ ఎమ్మెస్ రాయుడు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు చెవుల కిష్టప్ప, సంధ్యారాణి, వీరభద్రప్ప, హరినాథరెడ్డి, మహాబలి, నాగేంద్ర, రామాంజనేయులు, వీరాంజనేయులు, ఆంనద్, లింగప్ప, రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, గోపి, మహమ్మద్, కిష్టప్ప, కరియన్న, మీసేవా బాబు తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని కుందుర్పి, ఎనుములదొడ్డి, ఎర్రగుంట, తూముకుంట తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఎంపీపీ నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఉపాధ్యక్షుడు భీమప్ప, నాయకులు సుదర్శన్‌రెడ్డి, తిప్పేస్వామి,తూముకుంట హనుమప్ప, నాగలక్ష్మి, నరేష్, మంజునాథ్, ఈ.రాము, మంజునాథ్, లక్ష్మణమూర్తి, భీమిరెడ్డి, వన్నూర్‌రెడ్డి, రామూర్తి, అతావుల్లా, జగన్, వెంకటేష్, మంజు, సత్యనారాయణశాస్త్రి, స్టుడియో కిష్ట, మర్చంట్ గోపాల్, రాజగోపాల్, రమేష్, మందలపల్లి రాయుడు తదితరులు ఉన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరప్ప, మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్‌రెడ్డి , ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: గుమ్మఘట్ట, ఆర్.కొత్తపల్లి, పూలకుంట గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, గోనబావి సర్పంచ్ రాజేష్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణమీనన్, రాఘవేంద్రరెడ్డి, అనంత రెడ్డి, కెఎం రాజు, మల్లికార్జున, బాష, రామాంజనేయు లు, ఎర్రిస్వామి, రవి, బీటీపీ హనుమంతు పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మనందరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉషారాణి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, జిల్లా కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, జెడ్పీటీసీ డి.పద్మావతి, ఎంపీపీ వంద్రయ్య, డాక్టర్ సోమన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. నాయకులు పైనేటి తిమ్మప్పచౌదరి, ఆలూరు చిక్కణ్ణ, యంత్రకాయల వన్నూరప్ప, ఆర్కే బద్రీ, ఆది సద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, డి.శ్రీనివాసులు, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, పూజారి రామాంజినేయులు, సొల్లాపురం భాస్కర్‌రెడ్డి, కె.భాస్కర్‌రెడ్డి, వై.హనుమంతు, కురుబ లోకేష్‌గౌడ్, టీఎస్ఎస్ రాఫ్, కెంగుట రామిరెడ్డి, బోయ నాగరాజు, రామ్మోహన్‌రెడ్డి, ఖాదర్, సోమలింగారెడ్డి, జయచంద్రారెడ్డి, జయరాం, శరబయ్య, హరినాథరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: రాష్ట్రాభివృద్ధికి వైఎస్సార్ నిరంతరం శ్రమించారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, గోవిందవాడ, దేవగిరి, గోనేహాళ్ క్రాస్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాక్షిపతిరెడ్డి, నాయకులు లోకేష్, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, కందేపల్లి రమేష్, ప్రసాద్‌రెడ్డి, పరమేశ్వర, కోటేశ్వరరెడ్డి, డాక్టర్ బసప్ప, సూర్యప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామకృష్ణ, వన్నూరుస్వామి, జయరామ్‌రెడ్డి, సతీష్, జి.ఎం. నాయుడు, ముక్కన్న, ఫొటో బసవరాజు, వెంకటేశులు, లక్ష్మీనారాయణ, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, నాగరాజు, సురేష్, జగన్, అంజి పాల్గొన్నారు.



ఆమిద్యాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



కంబదూరు మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



కుందుర్పిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



విడపనకల్లులో వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



కూడేరు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నారాయణ రెడ్డి , నేతలు



బ్రహ్మసముద్రంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ శ్రేణులు



వజ్రకరూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



రాయదుర్గం: బళ్లారి రోడ్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద జేజేలు పలుకుతున్న పార్టీ నాయకులు



శెట్టూరులో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



బొమ్మనహాళ్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బెళుగుప్పలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గుమ్మఘట్టలో ..



రాయదుర్గం: 74 ఉడేగోళం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

మోసం చేయడం చంద్రబాబు నైజం

- ప్రభుత్వ తీరుపై మండిపడిన మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇవ్వడం , గద్దెనెక్కాక వాటిని తుంగలో తొక్కడం ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలోని 27, 28 వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఆయా వార్డుల కౌన్సిలర్లు గోనబావి లుబ్నగజాల, పొరాళ్ల గోవిందరాజులు, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివా, పట్టణ మహిళాధ్యక్షురాలు శారదతో కలసి 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మాయమాటలు, అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు నిలువునా మోసపోయారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇచ్చిన నవరత్న పథకాలకు తోడు కొత్తగా సూపర్ సిక్స్‌తో పాటు మరో 143 హామీలు అమలు చేస్తామని చెప్పి, వాటిని విస్మరించారన్నారు. 15 నెలల పాలనకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకున్నారని విమర్శించారు. 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వలేదు.. ఏడాదికి మూడు సిలిండర్లు, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500ల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కర్ణాటక సరిహద్దు వరకైనా ఉచిత బస్సు పథకం అమలు చేయాలని కోరుతున్నా పట్టించుకోలేదన్నారు. పట్టణంలోపారిశుధ్యం లోపించిందని, నీటి సమస్య వేధిస్తున్నా..కనీసం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోనబావి సర్మాస్, వార్డు ఇన్‌చార్జ్ నిజామ్, మైనార్టీ జిల్లా కార్యదర్శి బషీర్, యూత్ ప్రెసిడెంట్ అరవింద్‌బాబు, కోఆప్షన్ సభ్యుడు కడ్డీపుడి నజీర్, ఉమాపతి, ప్రశాంత్‌యాదవ్, తిప్పేస్వామి, కణేకల్లు మండల కన్వీనర్ బ్రహ్మనందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

సంక్షిప్త సమాచారం

బదిలీ వైద్య సిబ్బందికి సన్మానం

బ్రహ్మసముద్రం : మండలంలోని పీహెచ్‌సీలో పని చేస్తూ బదిలీ అయిన వైద్య సిబ్బందిని సిబ్బంది సన్మానించారు. మంగళవారం మండల కేంద్రంలో పీహెచ్‌సీలో వైద్యాధికారి రాజేష్‌కుమార్ మాట్లాడారు. పీహెచ్‌ఎన్ మేరీ, స్టాఫ్ నర్సులు భువనేశ్వరి, జయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్‌లు గోవిందరాజులు, ఏఎన్‌ఎంలు వరలక్ష్మి, నిర్మల, నాగలక్ష్మి, సుధ, పద్మ, సంగీతను సన్మానించారు.

వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

విడపనకల్లు: మండలంలోని ఉండబండకు చెందిన సర్పంచ్ సర్వమంగళం భర్త, పార్టీ సీనియర్ నాయకుడు పాటిల్ వీరభద్ర గౌడ్ (70) అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఉండబండకు వెళ్లి వీరభద్రగౌడ్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు ఓబన్న, రాజేష్, విరేష్ ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన వెన్నెలకు సన్మానం

ఉరవకొండ: నీట్ ఫలితాల్లో ఎంబీబీఎస్ సీటు సాధించిన వెన్నెల అనే విద్యార్థినిని ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, శ్యామల దంపతుల కుమార్తె మీసుగ వెన్నెల నీట్ పరీక్షా ఫలితాల్లో 440 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 5,115వ ర్యాంకు సాధించింది. ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం, నియోజకవర్గ అధ్యక్షులు మహేంద్రల ఆధ్వర్యంలో వెన్నెలతో పాటు తండ్రి రాజును సన్మానించారు.

దళితుల భూములు కాపాడండి

కూడేరు: కొన్నేళ్లుగా సాగులో ఉన్న దళితుల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని దళితులు, దండోరా నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం కూడేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట వివిధ గ్రామాలకు చెందిన దళిత రైతులు, దండోరా నేతలతో కలిసి ధర్నా చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరిగాపాల్, నియోజక వర్గ ఇంచార్జ్ రాజు, మండల అధ్యక్షుడు విజయ భాస్కర్ పాల్గొన్నారు.

'టీబీ ముక్త భారత్ అభియాన్'ను నిర్వహించాలి

బొమ్మనహాళ్: జిల్లాలో చేపట్టిన టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్‌అనుపమ జేమ్స్ అన్నారు. మంగళవారం బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట ప్రాథమిక ఆసుపత్రిలో స్థానిక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పారా మెడికల్ అధికారులు నాగన్న, రమణ, నీలకంఠ, వైద్యాధికారిణీ శ్రీలక్ష్మీ, సిబ్బంది శివప్రసాద్, ఈశ్వరయ్య, ఆర్థర్ బాబు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఒరేయ్ 'మత్స్య'.. జాతర చేద్దాంరోయ్!



కణేకల్లు: మండలంలోని పల్లెల్లో మంగళవారం మారెమ్మ జాతర జోరుగా జరుగుతుంటే... ప్రతి ఇంటా బంధుమిత్రులతో విందు భోజనాలతో సందడి కనిపించింది.. యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాసన తగిలింది. ఇంకేముందీ ఉపాధ్యాయులకు నోరూరింది. మనం కూడా స్కూల్లో పార్టీ చేసుకుంటే పోలే.. అనుకున్నారు. వెంటనే ఫిష్‌లు తెప్పించారు గానీ.. వాటిని శుభ్రం చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఇక చేసేదిలేక తరగతి గదుల్లో ఉన్న పిల్లలను రప్పించారు. చేపలు శుభ్రం చేయండని చెప్పారు. 'సార్.. మాకు చేపలు రుద్దడం రాదు' మావల్ల కాదు అని నిరాకరించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఆర్డర్ వేయడంతో గురువులకు నో చెప్పలేక.. చేతకాకపోయినా చేపలు శుభ్రం చేస్తామని తలూపారు. ఈ దృశ్యాలను వీడియో, ఫొటోలు తీసిన స్థానికులు.. సోషల్ మీడియాలో వైరల్ చేశారు.